# పత్తి విత్తనాల్లో గోల్‌మాల్!

• రైతులు, సీడ్ కంపెనీలకు ఆర్గనైజర్ల శఠగోపం • రూ.650 ప్యాకెట్ ధరకు రూ.900లుగా అమ్మకం • బ్లాక్ మార్కెట్‌కు 7లక్షల ప్యాకెట్లకు పైగా తరలింపు

గద్వాల అర్బన్, జనవరి 13 : జిల్లాలో సీడ్ మాఫియా మారోమారు తెరపైకి వచ్చింది. కోట్లాది రూపాయలు కాజేసి రైతులు, సీడ్ కంపెనీలకు ఆర్గనైజర్లు శఠగోపం పెట్టారు. జిల్లాలో ఇతర పంటలకంటే ప్రధానంగా పత్తి పంట అధిక మొత్తంలో రైతులు సాగు చేస్తారు. దాదాపు 40వేల మందికి పైగా వేల ఎకరాల్లో పత్తి సాగు వైపు మొగ్గు చూపుతారని అధికారులు చెబుతున్నారు. కాగా, మొదటగా సీడ్ పత్తి కంపెనీలు ఆర్గనైజర్ల సహాయంతో విత్తనాలను పంట సాగు కు రైతులకు అందజేస్తారు. అనంతరం రైతులు సాగు చేసిన పత్తిని మిల్లులకు తరలించి విత్తనోత్పత్తి చేసి విత్తనాలను మళ్లీ ఆర్గనైజర్ల సహాయంతో కంపెనీకి అందచేస్తారు. ప్యాకెట్‌కు ధర నిర్ణయించి రైతులకు చెల్లిస్తారు. ఈ మధ్యకాలంలో సరైన వర్షాలు లేకపోవడంతో పత్తిసాగు చాలా వరకు తగ్గింది. ఈ క్రమంలో మధ్య దళారులు రంగంలోకి దిగారు. కంపెనీ ఇచ్చే ధరల కంటే తాము ఎక్కువ ఇస్తామంటూ సీడ్ ఆర్గనైజర్లకు వల వేశారు. వాస్తవానికి సీడ్ పత్తి కంపెనీలు సీడ్ విత్తనాలు ఇచ్చే ముందు ఆర్గనైజర్లతో ఒప్పందం చేసుకున్న తర్వాతనే వారి మధ్య వ్యాపారం ప్రారంభమవుతుంది. కానీ ఆర్గనైజర్లు తమ జేబులు నింపుకునేందుకు సీడ్ కంపెనీల ఒప్పందాలను తుంగలో తొక్కి కోట్లకు పడగలెత్తారు. పండించిన రైతులతోపాటు విత్తనాలు ఇచ్చిన కంపెనీ నిర్వాహకులను సీడ్ ఆర్గనైజర్లు నిలువునా ముంచేశారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ ఇద్దరు లక్షల ప్యాకెట్లను అమ్ముకొన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారం బయటకు పొక్కకుండా తమ రాజకీయ అండదండలతో మాఫీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై పలు సీడ్ కంపెనీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసి తమ వద్ద నుంచి విత్తనాలు తీసుకొని కంపెనీకి ఇవ్వని వారి వివరాలను సేకరించినట్లు తెలిసింది. తమ కంపెనీతో ఒప్పందం చేసుకున్న ఆర్గనైజర్లు పలువురికి సీడ్ విత్తనాలను అందజేయాలని నోటీసులు అందజేసినట్లు ఆరోపణలు వినబడుతున్నాయి. కంపెనీ ఇచ్చిన నోటీస్‌లను ఆర్గనైజర్లు బేఖాతరు చేస్తూ తమ రాజకీయ పలుకుబడితో కంపెనీ నిర్వాహకులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని సమాచారం. ఆర్గనైజర్లతో విసుగెత్తిన కంపెనీ నిర్వాహకులు ప్రభుత్వ పెద్దలను కలిసి సమస్య పరిష్కరించాలని ఫిర్యాదు చేయగా, ప్రభుత్వం సీడ్ పత్తి విత్తనాలపై రహస్యంగా విచారణ చేపట్టి అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధమైనట్లు తెలిసింది.

## సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలి

• మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

ముగ్గులను పరిశీలిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, జనవరి 13 : సంస్కృతి, సాంప్రదాయాలకు పండుగలు నిలయమని, వాటిని ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 29వ వార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు నిరంజన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్దలు శాస్త్రీయతను తెలియజేసేలా పండుగ వేడుకలను నిర్వహించేవారని తెలిపారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి కీర్తి, రెండో బహుమతి శ్రీలత, మూడో బహుమతి రజిత గెలపొందారు. ముగ్గుల పోటీలు నిర్వహించిన గోపీనాథ్, గాయిత్రీ దంపతులను సన్మానించారు. అనంతరం మంత్రి ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రేమ్‌నాథ్ భారతిరెడ్డి, కృష్ణ, మీడియా కన్వీనర్ అశోక్, బీఆర్‌ఎస్ నాయకులు రంజిత్‌రెడ్డి, రమేశ్, చంద్ర, సయ్యద్, జమీల్, యుగందర్‌రెడ్డి, సుబ్బు, ఇంతియాజ్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

• ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి • కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకుచెకు ్కలనుఅం దజేస్తున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి, జనవరి 13: ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ కిచ్చారెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

***మాజీ మంత్రిని గుర్తు చేసుకున్న లబ్ధిదారులు***

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ మంజూరుకు కృషి చేసిన విషయాన్ని లబ్ధిదారులు మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్‌ను కలిసి గుర్తు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ కేసీఆర్ అండదండలతో పంపిణీ చేసిన నియోజకవర్గంలో 9,149 కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఇప్పించినత ఘనత నిరంజన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.

***జూనియర్ అసిస్టెంట్‌ను సన్మానించిన ఎమ్మెల్యే***

చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన సంధ్య జిల్లా కోర్టులో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం పొందిన సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, కృష్ణ, రవి, కృష్ణ, మహేశ్, జంపన్న, నాగన్న, యాదవ్,నారాయణ, సత్యంసాగర్, ఎంపీటీసీలు నాగరాజు, కురుమూర్తి, అశోక్, తాసీల్దార్ యాదగిరి, ఎంపీడీవో సుదర్శన్, పాల్గొన్నారు.

***కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ***

గోపాల్‌పేట, జనవరి 13 : గోపాల్‌పేట, రేవల్లి మండలకేంద్రాల్లో శనివారం ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొని చెక్కులు పంపిణీ చేశారు. గోపాల్‌పేట మండలానికి సంబంధించి 78 కల్యాణలక్ష్మి, ఒక షాదీముబారక్, రేవల్లి మండలానికి సంబంధించి 37మందికి కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు ఆయా మండల తాసీల్దార్ శ్రీనివాసులు, లక్ష్మీదేవి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అడ్డాకుల సంధ్య, సేనాపతి, జెడ్పీటీసీ మంద భార్గవి, సింగిల్ విండో చైర్మన్ రఘుయాదవ్, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, కోఆప్షన్ సభ్యులు మతీన్, ఎంపీడీవో హుస్సేనప్ప, సుజాతఅ ధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల సమస్యలను పరిష్కరిస్తా..

• మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

కళాశాలను పరిశీలించి సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఆత్మకూరు, జనవరి 13 : ఆత్మకూరు పట్టణంలోని డిగ్రీ కళాశాల సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం ఆయన కళాశాలను సందర్శించి పరిసరాలను పరిశీలించారు. గతంలో శ్రీరాంనగర్ మెయిన్‌రోడ్డు నుంచి కళాశాలకు ఏర్పాటుచేసిన మట్టిరోడ్డు దూరంగా ఉన్న పరిస్థితుల్లో నేరుగా కళాశాలకు రోడ్డు ఏర్పాటుచేసేందుకు తగిన సౌలభ్యాలను పరిశీలిస్తామన్నారు. అదేవిధంగా కళాశాల ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని, త్వరలో నిధుల మంజూరీకి కృషిచేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పరమేశ్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా నాయకులు మొగిళి గంగాధర్‌గౌడ్, గంగాధర్, రహమతుల్లా, శంషీర్, శ్రీనివాసులు, బుచ్చన్న, పరమేశ్, నర్సింహ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**లీజుకు ఇవ్వబడును**

★ఎదిర, యేనుగొండ 60 ఫీట్ రోడ్డుపై NALA అనుమతి పొందిన 2 ఎకరాల భూమి కమర్షియల్ లీజుకు ఇవ్వబడును, సంప్రదించండి: Cont: 9182290131

NT-MBNR

**PLOT FOR SALE**

★శ్రీరామ కాలనీ, క్రిష్టియన్‌పల్లిలో 244 గజాల E/P, 33 ఫీట్ల రోడ్డు ఉన్న 1 ప్లాటు మరియు ఆదర్శనగర్ కాలనీ, క్రిష్టియన్‌పల్లిలో 200 గజాల W/P, 2 ప్లాట్లు 30 ఫీట్ల రోడ్డుకు కలవు సంప్ర॥ 9010200425, 9490054541

NT- MBNR

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095

NT- 320376

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**EMI PLOTS**

★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.

NT-314492

**OWN BUSINESS OFFER**



★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంఛైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.

NT-2580-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

## ప్రభుత్వ పథకాలు ప్రజల్లో వెళ్లాలి

• ఐఏఎస్ రాజ్‌కుమార్ మిశ్రా

ఎర్రవల్లి చౌరస్తా, జనవరి 13: కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే స్కీమ్‌లు గ్రామాల్లోని ప్రజల్లోకి వెళ్లాలని ఐఏఎస్ జలశక్తి డైరెక్టర్ రాజ్‌కుమార్ మిశ్రా తెలిపారు. శనివారం సాసనూలులో ఏర్పాటు చేసిన భారత సంకల్ప యాత్ర అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిస్కీమ్ గురించి ప్రతిగామంలో అవగాహన కల్పించి ప్రతిపేదవాడికి అందేవిధంగా చూడాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా సాసనూలులో ఏర్పాటు చేసిన ఉజ్వలస్కీమ్‌కు సంబంధించిన స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో కాంతమ్మ, డిప్యూటీ రీజనల్‌హెడ్ శ్రీనివాసమూర్తి, ఎండీవో రాఘవ,ఏడీఏ సక్రియానాయక్, షణ్ముకాచారి, అయ్యప్పరెడ్డి, ఎంపీవో భాస్కర్, పంచాయతీ కార్యదర్శి కౌసల్య, సర్పంచ్ మల్లన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో జలశక్తి డైరెక్టర్

## రాష్ట్రస్థాయి కబడ్డీపో టీలకు శ్రీరంగాపూర్‌వి ద్యార్థిని

శ్రీరంగాపురం, జనవరి 13 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి పాలమూరు జిల్లాస్థాయి అండర్-14 బాలబాలికల కబడ్డీ పోటీల్లో ప్రతిభ ప్రదర్శించి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు శ్రీరంగాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మానస ఎంపికైందని ప్రధానోపాధ్యాయులు నాగేందర్ గౌడ్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు జనగాం జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మానసకు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

# హార్వెస్టర్‌ను ఢీకొన్న లారీ: ఇద్దరికి గాయాలు

ఉండవెల్లి, జనవరి 13: ముందు వెళ్తున్న హార్వెస్టర్‌ను సోలాపూర్ నుంచి చెన్నైకి ఉల్లిగడ్డల లోడ్‌తో వెళ్తున్న లారీ ఓవర్ టేక్ చేస్తూ వెనుక నుంచి ఢీకొన్న ఘటన ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తా రైల్వే బ్రిడ్జి వద్ద శనివారం చోటుచేసుకున్నది. వాహనదారుల కథనం ప్రకారం.. కరీంనగర్ జిల్లాకు చెందిన హార్వెస్టర్‌ను డ్రైవర్ అనిల్, శంకర్ సహాయకుడితో కలిసి కర్నూల్ మీదుగా నంద్యాలకు తీసుకెళ్తున్నాడు. అలంపూర్ చౌరస్తా రైల్వే బ్రిడ్జి దగ్గరకు రాగానే ఉల్లిగడ్డల లోడ్‌తో హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న లారీ వెనుక నుంచి ఢీకొన్నది. దీంతో హార్వెస్టర్ బోల్తాపడి డ్రైవర్ అనిల్, శంకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. రోడ్డుపై రెండు వాహనాలు అడ్డుగా ఉండడంతో ట్రాఫిక్ సమస్య నెలకొన్నది. ఉండవెల్లి పోలీస్‌లు ప్రసాద్, ఈరన్న, ఖాదర్‌బాషా, హుస్సేన్, మంజునాథ్, మద్దిలేటి అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌కు ఇబ్బంది కాకుండా మరో మార్గంలో వాహనాలను పంపించారు. అనంతరం గాయపడిన వారిని హైవే అంబులెన్స్‌లో కర్నూల్ దవాఖానకు తరలించారు.

బోల్తా పడిన హార్వెస్టర్

## తిర్మలాయపల్లి వాసికి డాక్టరేట్

చాకలి రమేశ్

మదనాపురం, జనవరి 13 : మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన చాకలి రమేశ్ డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్ సుదర్శన్‌రావు చేతు ల మీదుగా ఇటీవలే డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ కష్టపడి చదివి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నాడు. మున్ముందు మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## గుండెపోటుతో ప్రయాణికుడి మృతి

గద్వాల అర్బన్, జనవరి 13 : గుండెపోటుతో రైలులో ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ పేర్కొన్నారు. ఆయన కథనం ప్రకారం.. మేడ్చల్ మల్కాజిగిరి ప్రాంతంలోని కీసరకు చెందిన గొడ్డాల ఈశ్వర్ కుటుంబ సభ్యులతో కలిసి మధురై ఆలయాన్ని దర్శించుకునేందుకు శనివారం హైదరాబాద్ నుంచి బయలుదేరారు. మార్గమధ్యంలో ఈశ్వర్ అనారోగ్యానికి గురికావడంతో రైల్వే అధికారుల సాయంతో గద్వాల రైల్వే స్టేషన్‌లో రైలును నిలిపి ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందు తూ మృతి చెందాడు. అనంతరం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

## నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

చిన్నంబావి, జనవరి 13 : నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని వైద్యాధికారి వంశీకృష్ణ వైద్య సిబ్బందిని హెచ్చరించారు. మండలంలోని అమ్మాయిపల్లిలో వ్యాక్సిన్ సెంటర్‌ను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేండ్లలోపు పిల్లలకు వ్యాక్సిన్‌ను సక్రమంగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం రామేశ్వరి, అంగన్‌వాడీ టీచర్ సుధారాణి ఉన్నారు.

## యాసంగి పంటలకు సాగునీరు

అయిజ, జనవరి 13: అయిజ పట్టణ శివారుతోపాటు తూంకుంట, జడదొడ్డి, గుడుదొడ్డి, పర్దిపురం, ఉప్పల క్యాంప్ తదితర గ్రామాల్లో యాసంగిలో సాగుచేసిన పంటలకు సాగునీరు విడుదల చేసినట్లు మున్సిపల్ చైర్మన్ దేవన్న తెలిపారు. నీటితడులు లేక పంటలు ఎండిపోతుండటంతో రైతులు ఆందోళనలో ఉన్నారని, పంటలకు రెండు తడులు ఇచ్చి పంటలను కాపాడాలని కలెక్టర్ బీఎం సంతోష్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మల్దకల్ మండలంలోని నాగర్‌దొడ్డి రిజర్వాయర్ నుంచి నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి శనివారం అయిజ శివారు పొలాలకు నీటిని విడుదల చేయించినట్లు పేర్కొన్నారు. రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయడంతో పంటలు ఎండకుండా తడులు పెట్టుకోవాలని రైతులకు చైర్మన్ సూచించారు. నీటి విడుదలకు సహకరించిన కలెక్టర్ సంతోష్, మున్సిపల్ చైర్మన్ దేవన్నకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

నాగర్‌దొడ్డిరి జర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయిస్తున్న మున్సిపల్ చైర్మన్ దేవన్న

## జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు గోపాల్‌పేట విద్యార్థులు

గోపాల్‌పేట, జనవరి 13 : జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జనవరి 16 నుంచి జరుగనున్న జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు గోపాల్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. నవంబర్ 17 నుంచి 19 వరకు గద్వాల, వనపర్తిలో జరిగిన రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో (అండర్ 14) ప్రశాంత్, శైలజ, మాధవి ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు సురేందర్‌రెడ్డి తెలిపారు. వీరిని హెచ్‌ఎం రమాకాంత్, ఉపాధ్యాయులు అభినందించారు.

## క్రీడలతో మానసికోల్లాసం

కొత్తకోట, జనవరి 13 : క్రీడలు మానసికోల్లాసంతో పాటు శరీర దృఢత్వాన్ని పెంపొందిస్తాయని మాజీ ఎంపీపీ రావుల జితేందర్‌నాథ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కానాయపల్లి గ్రామంలో ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమేనని, ఓటమి గెలుపునకు నాంది అని అన్నారు. కార్యక్రమంలో శాంతన్న, శ్రీనివాసులు, శేఖర్ గౌడ్, రాజు, నర్సింహ, నాగరాజు, బాలరాజు, సిద్ధయ్య, నర్సింహ, నాగరాజు, వెంకటయ్య పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్నజి తేందర్‌నాథ్‌రెడ్డి

## ప్రధాన రహదారికి మరమ్మతులు

పాన్‌గల్, జనవరి 13 : మండలకేంద్రం నుంచి శాగాపూర్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న గుంతలకు ఆదివారం గ్రంథాలయ సంస్థ జిల్లా డైరెక్టర్ బాలరాజు ఆధ్వర్యంలో గ్రామస్తులు స్వచ్ఛందంగా మట్టితో మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రం నుంచి శాగాపూర్ వెళ్లే రహదారి గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహాయ సహకారాలతో గుంతలను మట్టితో నింపి చదును చేసినట్లు తెలిపారు.

# సంక్రాంతి సందడి

• సంబురాలకు సిద్ధమవుతున్న ప్రజలు
• ముగ్గులతో రంగులద్దుకోనున్న లోగిళ్లు
• అందుబాటులో రకరకాల రంగులు

అయిజ, జనవరి 13: పల్లె, పట్టణాలకు సంక్రాంతి శోభ వచ్చింది. నూతన ఏడాదిలో వచ్చే మొదటి పండుగ ఆడపడుచులకు సంబురాన్ని ఇస్తుంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేలా ఇంటి గుమ్మం ఎదుట నేలను శుభ్రం చేసి కల్లాపి చల్లి రంగురంగుల ముగ్గులు వేసేందుకు మహిళలు సిద్ధమవుతున్నారు. రంగవల్లులు మహిళల సృజనాత్మక నైపుణ్యానికి ప్రతీకగా చెప్పుకోవచ్చు. రంగవల్లులకు పురాణ గాథలు, వేదాల్లో ప్రాముఖ్యత ఉన్నది. మూడు రోజులు ఉత్సాహంగా జరుపుకొనే సంక్రాంతి పండుగకు ఆడపడుచులు ఇంటి ముంగిట్లో రకరకాల రంగులతో ముగ్గులను వేసి ఆకట్టుకునేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. పల్లెలు, పట్టణాల్లో సంక్రాంతి పండుగ శోభ సంతరించుకున్నాయి. ఆదివారం భోగి, సోమవారం మకర సంక్రాంతి, మంగళవారం కనుమ పండుగను జరుపుకోనున్నారు. ఇన్నాళ్లు చదువులు, ఉద్యోగాల రీత్యా ఇతర ప్రాంతాల్లో స్థిరపడినవారు సొంత గ్రామాలకు తరలివస్తున్నారు. అయిజ పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో సంక్రాంతి పండుగను ఆనందోత్సవాల నడుమ జరుపుకొనేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. వ్యాపారులు అమ్మకానికి మార్కెట్లో సిద్ధంగా ఉంచిన రంగులను కొనుగోలు చేస్తున్నారు. శనివారం అయిజ పట్టణంలోని పలు దుకాణాలు, తోపుడు బండ్లపై రకరకాల రంగులను వ్యాపారులు అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. మూడు రోజుల పాటు రంగులతో ముగులు వేసి పుర వీధులను రంగులద్దేందుకు మహిళలు సిద్ధమవుతున్నారు. మండలంలోని ఉత్తనూరు, మేడికొండ, పులికల్, భూంపురం, సింధనూరు, టీటీదొడ్డి, రాజాపూర్, బైనపల్లి, కొత్తపల్లి, మూగోనిపల్లి, ఉప్పల, ఉప్పల క్యాంపు గ్రామాల్లో సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోనున్నారు.

అయిజ మార్కెట్‌లోఅమ్మకానికిర ంగులు

***అంగన్‌వాడీ కేంద్రంలో సంక్రాంతి సంబురాలు***

కొత్తకోట, జనవరి 13 : మండలంలోని కనిమెట్టలో ఒకటో అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం సంక్రాంతి సంబురాలు నిర్వహించినట్లు అంగన్‌వాడీ టీచర్ తిరుమలేశ్వరి తెలిపారు. ముందుగా చిన్నారులకు తల్లిదండ్రులతో భోగిపండ్లు పోసి ఆశీర్వదించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేసి వారితో గాలిపటాలను ఎగురవేయించారు. కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు సునీత, రేవతి, అనిత, తిరుపతమ్మ, కృష్ణవేణి, ఆయా మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకుభో గిపండ్లు పోస్తున్నటీ చర్‌తి రుమలేశ్వరి

## నేటి నుంచి జాతీయస్థాయి వాలీబాల్ పోటీలు

పాన్‌గల్, జనవరి 13 : సంక్రాంతి పండుగ సంబురాలను పురస్కరించుకొని మండలంలోని కేతేపల్లి గ్రామంలో ఆదివారం నుంచి ఈనెల 16తేదీ వరకు జాతీయస్థాయి ఓపెన్ టూ ఆల్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మాజీ జెడ్పీటీసీ రవికుమార్ శనివారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాయకులు జూపల్లి అరుణ్‌కుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు.

## దోమల నివారణ మందు పిచికారీ

వనపర్తి, జనవరి 13 : కలెక్టరేట్‌లోని పలు జిల్లా శాఖ కార్యాలయాల్లో జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం దోమల నివారణ మందు పిచికారీ చేశారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా దోమల పెరుగుదల ఉంటుందని, అదేవిధంగా కార్యాలయాలో ఎక్కువగా ఏసీలు వాడకంతో దోమల ఉత్పత్తి మరింత వేగంగా జరుగుతుందని, దీనిని నివారించడానికి వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి జిల్లా కార్యాలయం గదుల్లో దోమల నివారణ మందు పిచికారీ చేసినట్లు వైద్య శాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు, కలెక్టరేట్ సిబ్బంది అస్లాం, బ్రీడింగ్ చక్కర్స్ గౌతమ్, రవి, గణేశ్, శివ పాల్గొన్నారు.

## గెలుపోటములు సహజం

మల్దకల్, జనవరి 13 : క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మేకలసోంపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను శనివారం జెడ్పీటీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజేతలకు మొదటి బహుమతిగా రూ.15వేలు, ద్వితీయ బహుమతిగా రూ.10,016, తృతీయ బహుమతిగా రూ.5016 నగదును అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లోకారెడ్డి, కేశవులు, రఫీ, చిన్న రాముడు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి చెస్ పోటీలు

• విజేతలకు బహుమతుల ప్రదానం

విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

వనపర్తి టౌన్, జనవరి 13 : జిల్లాకేంద్రంలోని బాలకిష్టయ్య ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి చెస్ పోటీలు శనివారం ముగిశాయి. పోటీలను క్రీడల అధికారి సుధీర్‌కుమార్‌రెడ్డి, ఎంఈవో శ్రీనివాస్‌గౌడ్ పరిశీలించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో శారీరక, మానసికోల్లాసాన్ని పెంపొందించేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. సీనియర్స్ విభాగంలో నాగరాజు నాయక్ ప్రథమ బహుమతి, మునీర్ ద్వితీయ బహుమతి, జూనియర్స్ విభాగంలో చేతన్ సాగర్ ప్రథమ బహుమతి, చక్రధర్ ద్వితీయ బహుమతితో పాటు ప్రోత్సాహక బహుమతి జీవన్ గెలుపొందారు. ప్రథమ బహుమతికి 2 తులాల వెండి, ద్వితీయ బహుమతికి తులం వెండితోపాటు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. అదేవిధంగా దాత రామకృష్ణారెడ్డి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో క్రీడల అసోసియేషన్ కన్వీనర్ టీపీ కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి యాదగిరి, జేపీసీ నాయకులు వేణుగోపాల్, నర్సింహ, గణేశ్‌కుమార్ ఉన్నారు.

## ఇంటింటికీ రాములోరి అక్షింతలు

అయిజ, జనవరి 13: అయోధ్య రాములోరి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేస్తున్నారు. శనివారం అయిజ పట్టణంలోని పలు కాలనీలతోపాటు భీమరాయుడి ఆలయం, మండలంలోని పలు గ్రామాల్లో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఆలయ కమిటీ సభ్యులు ఇంటింటికీ అందజేశారు. జైశ్రీరామ్ నినాదాలు, భాజా భజంత్రీలతో ర్యాలీలు, కలశాలతో శోభాయాత్ర నిర్వహిస్తున్నారు. అయోధ్య రాముడి అక్షింతలకు మహిళలు భక్తిశ్రద్ధలతో మంగళహారతులు పట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ పనులకు భూమిపూజ

అమరచింత, జనవరి 13: మున్సిపాలిటీలోని రెండో వార్డులోని తండావాసులకు తాగునీటిని అందించే పైప్‌లైన్ నిర్మాణ పనులను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ భూమిపూజ చేసి ప్రారంభించారు. మున్సిపల్ నిధులు రూ.2లక్షలతో పైప్‌లైన్ పనులు చేసేందుకు తీర్మానం చేయగా చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ గోపితో కలిసి పనులను మొదలు పెట్టినట్లు మున్సిపల్ కమిషనర్ మహ్మద్‌ఖాజా తెలిపారు.

## రాయాపురానికి రేషన్‌షాపు

గట్టు, జనవరి 13 : మండలంలోని రాయాపురానికి రేషన్‌షాపును కేటాయించారు. ఇదివరకు ఇక్కడ పెంచికలపాడు డీలర్ ఇన్‌చార్జిగా పనిచేస్తూ సరుకులు పంపిణీ చేశారు. కాగా తాత్కాలిక డీలర్‌గా కనకదుర్గ మహిళా సంఘం సభ్యురాలు రేణుకను నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.